కర్నూలు | నంద్యాల
వార్త
14 డిసెంబరు 2022 బుధవారం పేజీలు 4

# జీతాలివ్వలేని ఇదేం ప్రభుత్వం : గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్,డిసెంబరు 13,ప్రభాతవార్త** ప్రభుత్వ టీచర్లకు జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం ఇదేం ప్రభుత్వమని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బలాదూర్ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ తెదేపా ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,తెదేపా సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి,తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప,ఆదోని పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు సాధీరవూఫ్,ఎల్‌ఎల్‌సి మాజీ చైర్మన్ బసాపురం రామస్వామి, ఫక్రుద్దీన్,తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్లు అడ్డం పెట్టుకుని బ్యాంకుల నుండి తెస్తున్న దొంగ అప్పులు కేంద్రం అనుమతించిన అప్పులు రాజ్యాంగం విరుద్దంగా కార్పొరేషన్ ద్వార దొడ్డిదారిన సమీకరిస్తున్న అప్పులు ఇంకా ఉద్యోగులు తమ జీతం నుండి దాచుకున్న డబ్బులు చాలక ప్రభుత్వం ఆర్‌బిఐ నుంచి ఏ రోజు అప్పుడు పుడితే ఆరోజుకు వాడేస్తుంద న్నారు. ఈ అప్పులకు ఇతర అప్పుల్లాగా చెల్లిం చాల్సిన సమయం ఏళ్ల తరబడి ఉండదని కనిష్టంగా 4రోజుల నుండి గరిష్టంగా 15రోజుల వరకే ఉంటుందన్నారు. ఆర్‌బిఐ నుండి అందినకాడికి అప్పుతెచ్చిన ప్రభుత్వం దానిని గడువులోగ చెల్లించకపోయిందన్నారు. అందుకే ఉద్యోగులకు జీతం రూపంలో అందించాల్సిన డబ్బులను ఓడిఎఫ్ గడువు దాటడంతో ఆర్‌బిఐ ఖజానా నుండి ఎప్పటి కప్పుడు డబ్బులు మినహాయించుకుం టుంద న్నారు. అంతకుముందు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. తెదేపా నాయకులకు గ్రామస్తులు ఘనస్వా గతం పలికారు. ఈ కార్యక్రమంలో దూదేకుల మండల నాయకుడు హుసేన్‌భాషా,బోయ రంగయ్య, షేషావలి, చాంద్‌భాషా, లాల్ భాషా, చిన్న హుసేన్, కాశీం,రసూల్,జాకీర్, అన్వర్,మల్లికార్జున, తెదేపా సీనియర్ నాయ కులు సోమశేఖర్‌రెడ్డి,మల్లేష్,బిటి శ్రీనివాస్, ఎండి హుసేన్, కారుమంచి, గోవిందప్ప, రామకృష్ణ, హుసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన యువతి మోసం చేసిందని..
# యువకుడు ఆత్మహత్య..!

**పగిడ్యాల,డిసెంబర్ 13,ప్రభాతవార్త:** తాను ప్రేమించిన యువతి మోసం చేసిందని బాల ఆంజనేయులు(27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘ టన. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బాల ఆంజ నేయులు ప్రేమించిన యువతి మోసం చేసిందనే అవేదనతో పురుగుల మందు తాగ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఇది గమ నించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమి త్తం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అక్క డ చికిత్స పొందుతు మృతి చెందాడు. బాల ఆంజనేయులు సెల్ఫీవీడియో తీసి స్నేహితు లకు పంపాడు, తాను చనిపోతు రెండు కళ్ళను దానం చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో
# పురుగులు పట్టిన కందిపప్పు..!

- చోధ్యం చుస్తున్న అధికారులు
- విద్యార్థు లు అనారోగ్యపాలు

**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మహానంది మండలం తమడపల్లె అంగన్‌వాడీ కేం ద్రంలో పచ్చపురుగులు పట్టిన కందిపప్పును ఆహారంలో వడ్డించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో అధిక నిధులు కేటాయిస్తుంది.అంగన్‌వాడీ కేంద్రంలో పుచ్చుపట్టిన కందిపప్పు తోనే ఆహారపదార్థాలు వడ్డిస్తున్నారని కేంద్రంలో పనిచేసే వ్యక్తులే బహిరంగంగా చెప్పుకుంటున్నా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు నెలలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత ్వం నుంచి సరఫరా లేదని ఇది ఎలా వచ్చిందో తమకు తెలియదని అధికారులు పేర్కొంటున్నారన్న చర్చ వినిపిసో ్తంది. గోదాముల నుంచి నెలకు ఒకసారి కందిపప్పు, ఇతర వస్తువులు అంగన్‌వాడీ కేంద్రాలకు చేరవేస్తారు. దీనిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎన్నో పొరపాట్లు ఉన్నాయని ఆరోపణలున్నాయి. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ప్రత్యే ్యక ఉత్తర్వులు జారీచేశారు. కొడిగుడ్ల నాణ్యతతో పాటు అంగన్‌వాడీ ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పర్యవేక్షణ కూడ నిర ్వహించాలని అధికారులకు అదేశాలు జారీ అయినప్పటికి క్రిందిస్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న కందిపప్పు పుచ్చుపట్టడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేసు ్తన్నారు. గోదాములపై విజిలెన్స్ అధికారులు పలు అసక్తికర విషయాలు బయటపడే అవకాశాలున్నాయని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



# సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి

**-స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి : జిల్లా ఎస్పీ**

**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త:** పోలీసులు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. మంగళవారం సబ్‌డివిజన్ పరిధిలోని ఆళ్లగడ్డ పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. స్టేషన్ చుట్టు పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశిం చారు. మహిళల భద్రతకు పోలీస్‌శాఖ రూపొందించిన దిశయాప్‌పై అవగా హన కల్పించి డౌన్‌లోడ్ చేసుకునే విధంగా మహిళలను చైతన్యవంతు లను చేయడానికి కృషిచేయాలన్నారు. స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. వీటిని వెంటనే డిసో ్పజల్ చేసేందుకు అధికారుల అనుమతి తీసుకోవాల న్నారు. పాత పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతంగా దర్యాప్తుచేసి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశిం చారు. రోడ్డు ప్రమాదాల నియంత్ర ణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రమాదాల ఎక్కువ జరిగే ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నాటుసారా, అక్రమమద్యం, ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలి. దొంగతనాలు, దోపిడిల హౌస్ బ్రేకింగ్ కేసుల దస్త్రాలను పరిశీలించి న్యాయంచేయాలన్నారు. మహిళల అదృశ్యం కేసులు పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానాని ఉపయోగించి వారి అనూకి త్వరగా కనుగొని సంబంధించిన వారికి అప్పగించాలని సూచించారు. ఆళ్లగడ్డ టౌన్‌లో నైట్‌బీట్, బ్లూకోడ్‌పై ప్రత్యే ్యక శ్రద్ధ వహించి రాత్రి సమయంలో గస్తీ నిర్వహించి ఎలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలన్నారు. స్టేషన్‌లో సిబ ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. విధుల పట్ల అలసత్వం లేకుండా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఎస్పీ సిసి ఫయాజ్‌బాష తదితరులు పాల్గొన్నారు.



# పంతుళ్ల బది'లీలల'పై..
# గందరగోళం !

- నేటి నుంచి ఉపాధ్యాయుల బదిలీలకు దరఖాస్తులు స్వీకరణ..
- గతేడాది పదోన్నతి పొందిన వారికి కూడా బదిలీలు..
- ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా బదిలీలు..
- జీరో సర్వీసులతోనూ దరఖాస్తుకు అవకాశం..
- ఇప్పటి బదిలీలపై మండి పడుతున్న కొందరు టీచర్లు..
- పదో తరగతి విద్యార్థులపై బదిలీల తీవ్ర ప్రభావం..
- జనవరి 12తో ముగియనున్న బదిలీల ప్రక్రియ..

**కోసిగి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** పంతుళ్ల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బుధవారం నుండి దరఖాస్తుల ప్రక్రియ మొదలు కానుంది. ఈ ప్రక్రియను 30రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశిం చింది. దీంతో జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఎనిమిదేళ్లకు పైబడి పనిచేస్తున్న అనేక మంది పట్టణ ప్రాంత పరిసరాలకు రావడానికి మార్గం సుగమం అయింది.. బదిలీలకు జీరో సర్వీసును ప్రామాణికంగా తీసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. దీంతో జిల్లాలో అన్ని కేడర్ల కలిపి సుమారుగా 70 నుండ 80 శాతం మంది బదిలీ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంది.. ఇదిలా ఉండగా ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం విడుదల చేసిన బదిలీ ఉత్తర్వుల్లో పలు అంశాలపై స్పష్టత లేకపోవడంతో ఉపాధ్యాయుల్లో గందరగోళం నెలకొంది.. గత ఏడాది పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు ఇప్పుడు బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని నిబంధనలు పెట్టడంతో వారంతా ఆందోళన వ్యక్తం చేసు ్తన్నారు.. ఏడాది క్రితమే పాఠశాలలకు వెళ్లామని మళ్లీ ఇప్పుడు మరో చోటకు బదిలీ ఏమిటని ప్రశ్నిస్తున్నారు.. టీచర్ల బదిలీలకు సర్వీసుతో సంబంధం లేకుం డా అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్న నేపథ్యంలో ఒక పాఠశాలలో ఐదేళ్లు పనిచేసిన ప్రధానో పాధ్యాయులు, ఎనిమిది విద్యా సంవ త్సరాలు పూర్తి చేసుకున్న స్కూల్ అసి స్టెంట్లు తప్పని సరిగా బదిలీ కావాలి.. ఇదిలా ఉండగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు అవుతోంది.. అనేక పాఠశాలల్లో సగానికి పైగా సిలబస్ పూర్తయింది.. ఇటువంటి తరుణంలో బదిలీలు ఏమిటని కొందరు టీచర్లు మండిపడుతున్నారు..బదిలీపై మరో చోటకు వెళ్లేందుకు నిర్ణయించిన టీచర్లంతా వచ్చే నెల 12 వరకు అన్యమనస్కంగా పనిచేస్తారని, దాంతో విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ప్రధానంగా పదో తరగతి విద్యార్థులపై ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.. పదో తరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన తరుణంలో సబ్జెక్టు టీచర్లు మారితే సమన్వయం దెబ్బతింటుందని సీనియర్ ఉపాధ్యాయులు, ద్యావేత్తలు సూచిస్తున్నారు..



**కేటగిరి వారిగా పాయింట్లు:**
స్పెషల్ కేసుల జాబితాలో గతంలో లేని వ్యాధులను చేర్చింది.. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు అదనపు పాయింట్లు ఇచ్చే విధానం ఎత్తివేసినట్లు తెలుస్తోంది... పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, హెచ్‌ఆర్‌ఏ ఆధారంగా పాయింట్లకు నాలుగు ప్రాంతాలు కల్పించింది.. ఈ ఏడాది ఆగస్టు 31ని సర్వీసు లెక్కింఉను కటాఫ్ తేదీగా నిర్ణయించింది.. అందులో కేటగిరి 4లో ఉన్న టీచర్లకు పూర్తి చేసుకున్న సర్వీసులో ఏడాదికి వ5 పాయింట్లు ఇస్తారు.. కేటగిరి 3లో ఉన్న టీచర్లకు 3 పాయింట్లు, కేటగిరి 2లో ఉన్న టీచర్లకు 2 పాయింట్లు, కేటగిరి 1లో ఉన్న టీచర్లకు ఒక పాయింట్ ఇస్తారు.. ఇవి కాకుండా అందరికి సమానంగా ప్రతి సర్వీసు ఏడాదికి అర పాయింట్ అదనంగా ఇస్తారు.. పెళ్లికాని మహిళా ప్రధానోపాధ్యాయులకు 5 పాయింట్లు ఇస్తారు.. జీవిత భాగస్వామి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగిగా ఉంటే 5 పాయింట్లు వస్తాయి.. 40 నుంచి 55 శాతం అంగవైకల్యం ఉన్న దివ్యాంగులకు (దృశ్య, ఆర్థోపెడిక్)కు 5 పాయింట్లు, 56 నుంచి 69 శాతం అంగవైకల్యం ఉన్న వారికి 10 పాయింట్లు ఇస్తారు.. రేషనలైజేషన్ వల్ల ఇతర పాఠశాలలకు మ్యాపింగ్ అయిన టీచర్లకు 5పాయింట్లు ఇస్తారు.. మ్యాపింగ్‌కు ప్రభావితం అయినప్పటికీ అదే పాఠశాలలో గరిష్ట గడువును పూర్తి చేసుకుంటే వారికి పాయింట్లు వర్తించవు. దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లోనే చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది.. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆ ప్రింట్ కాపీలను ఉన్నతాధికారులకు సమర్పించాలని, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.. బదిలీ అయిన తరువాత రోజే కొత్త పాఠశాలలో రిపోర్టు చేయాలని విద్యాశాఖ స్పష్టం చేసింది..

# శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి హుండీల ఆదాయం రూ.1.05కోట్లు..

**బేతంచెర్ల,డిసెంబర్13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో రెండు రోజులుగా జరిగిన హుండీల లెక్కింపు మంగళవారం ముగింది.దీంతో స్వామివారికి రూ.1,05,57,601ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు. మొదటి రోజు రూ.87,52,435ల నగదు, 37గ్రాముల బంగా రం, 4.350కేజీల వెండి వచ్చిందన్నారు.రెండవ రోజు స్వామివారి హుండీ ద్వారా రూ.4,20,522లు,శ్రీ మహాలక్ష్మి అమ్మవారి హుండీ ద్వారా రూ.13,84, 644ల నగదు,10గ్రాముల బంగారం,1.150కేజీల వెండి వచ్చిందని వారు తెలిపారు.మొత్తంగా రూ.1,05,57,601ల నగదుతోపాటు 47గ్రాముల బంగారం,5.350కేజీల వెండి వచ్చినట్లు వారు తెలిపారు.హుండీల లెక్కింపు ద్వారా ఆలయానికి కోటి రూపాయల ఆదాయం రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదా యశాఖ తనిఖీ అధికారి శ్రీనివాసరెడ్డి,ధర్మకర్తలు,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.



# బురదమయంగా మారిన రోడ్లు

: చినుకు పడితే చిత్తడే..
: అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజి కాలువలు
: పట్టించుకోని అధికారులు

**ప్యాపిలి డిసెంబరు13(ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిదులను ఖర్చు చేస్తున్నప్పటికి ప్రయోజనం కనిపించడం లేదు. పల్లెల్లో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా మారింది. ఎక్కడ వేసిన గోంగళి అక్కడే అన్న చందాన పల్లె సీమలలో చినుకు పడితే చిత్తడిగా మారిన రోడ్లు దర్శనమిస్తున్నాయి. చిన్నపాటి వానచినుకులు కురిస్తే వర్షపు నీరు పోలేది దుస్ధితిలో డ్రైనేజి వ్యవస్థ ఉందనడంలో సందేహాలకు తావులేదు. డ్రైనేజి కాలువలను నిర్మించకుండ సిసిరోడ్లు వేసినప్పటికి మురికినీరు, వర్షపునీరు రోడ ్లపై ప్రవహిస్తూ మురికినీటి గుంతలుగా మారుతున్నాయి. మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలోని పలు కాలనీలలో రోడ్లపై మురికినీటి ప్రవాహాలు కనిపిస్తున్నాయి. పట్టణంలోని బిసి, ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు లేక వానలు కురిసిన సమయంలో వర్షపునీరు రోడ్లపైకి చేరుతున్నాయి. వాననీటితో పాటు రోడ్లపై నిల్వ ఉన్న మురికినీటితో కలిసిపోయి మురికికూపాలుగా మారి దోమలకు నిలయాలుగా మారి అంటువ్యాదులకు కారణంగా మారుతున్నాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికి వారు పట్టించుకోవడం లేదు. అదే విధంగా క్రమం తప్పకుండ శుభ్రం చేయాలి ్సన నీటిట్యాంకులను శుభ్రం చయడం లేదని స్దానికులు చెపుతున్నారు. అదే విధంగా మండలంలోని వెంగళాంపల్లె గ్రామంలో కూడ రోడ్లపై మురికినీరు నిల్వ ఉండి నడవడానికి వీలు లేకుండ పోయిందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైన పల్లెసీమలలో డ్రైనేజి కాలువలను నిర్మించి మురికినీటి గుంతలను నివారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరారు.



## శ్రీశైలం అన్నదాన సత్రంకు..
# టీజీవీ విరాళం

**: రూ.50లక్షల విరాళపు చెక్కు అంద జేసిన టీజీ వెంకటేష్ ,టీజీ భరత్.**

**కర్నూలు, డిసెంబరు 13, ప్రభాతవార్త :** శ్రీశైలంలో నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున అన్న సత్రం భవన నిర్మాణానికి టీజీవీ గ్రూపు సంస్థల తరుపున రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ , యువ పారిశ్రామికవేత్త టి జి భరత్ లు ముందుగా ప్రకటించిన విధంగా 50 లక్షల రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, శ్రీ మల్లికార్జున అన్న సత్రం అధ్యక్షులు మిడిదిడ్డి శ్యామసుందర్, ప్రధాన కార్యదర్శి బలుసా శ్రీరాములు, కోశాధికారి సోమిశెట్టి సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నగరంలోని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ నివాసంలో ఆయనను శ్రీ మల్లికార్జున అన్న సత్రం కార్యవర్గం శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్ లో ఉన్న తన కార్యాలయంలో టీజీవి గ్రూప్ సంస్థల సీఎండి టిజి భరత్ ను శ్రీ మల్లికార్జున అన్న సత్రం కార్యవర్గం అధ్యక్షుడు మిడిదిడ్డి శ్యామసుందర్ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా శ్రీ మల్లికార్జున అన్న సత్రం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ శ్రీశైలంలో శ్రీ మల్లికార్జున అన్న సత్ర భవనాన్ని 145 గదులు , షూట్ రూములతో నిర్మించామని చెప్పారు. ఈ భవనానికి లక్ష్మీ వెంకటేష్ భవనం అని పేరు పెట్టనున్నట్లు వివరించారు. శ్రీ మల్లికార్జున అన్నసత్ర నిర్మాణానికి 50 లక్షల రూపాయల విరాళం అందజేసిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్కు, యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి వారి ఆశీస్సులతో వారు రాజకీయంగా, పారిశ్రామికవేత్తలుగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తున్న ఘనత ఒక్క టీజీ వెంకటేష్ ,టీజీ భరత్ లకు మాత్రమేదక్కు తుందనీ చెప్పారు.



# రైతులను అదుకోవాలి -బివి



**ఎమ్మిగనూరు.డిసెంబర్ 13 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామంలో పర్యటించి ఇటీవల మాండుస తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను అదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బనవాసి గ్రామంలో పర్యటించి నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి అండగా టిడిపి ప్రభుత్వం ఉంటుదని అలగే ప్రతి ఒక్క రైతును గుర్తించి వైసిపి ప్రభుత్వం ఆదుకునే విధంగా బనవాసి బసిరెడ్డి తమ స్వయానా మామ అయిన ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వనికి సిఫారస్ చేసి రైతులను అదుకోకుండా అనవసరంగా రైతులను అధికారం అడ్డు పెట్టుకొని హోమ్ గార్డ్ చెన్నప్పలాంటి అమాయకులను పీడించి చిత్రహింసలకు గురి చేస్తూ వారు ఆత్మహత్య చేసుకునే విధంగా హింసించే చర్యలు మాని రైతులకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తే బాగుంటుదని పత్రికముఖ ంగా తెలిపారు.

**మృతిచెందిన వెంకటేష్ కుంటుబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బివి :**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామానికి చెందిన వెంకటేష్ సోమవారం అనుకోకుండా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం జరిగినావిషయం తెలుసుకోన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరెడ్డి స్వయంగా మృతి చెందిన వెంకటేష్ పార్థవదేహని సందర్శించి కుంటుబ సభ్యులును ఓదార్చి వారికి అన్నివిధాలుగా బివికుటుంబమ, టిడిపి అండగా ఉంటుదని వారికి దైర్యని ఇంచ్చారు. అదేవిధంగా మృతిచెందిన కుంటుబానికి వైసీపి ప్రభుత్వం అన్నివిదాలుగా వారిని అదుకోవాలని వారిని డిమాండ్ చేశారు.

## చేతులేత్తి మొక్కుతున్నా..
# ప్రభుత్వ ఉద్యోగులపై కక్షసాధింపు వద్దు

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అయ్యా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారు. వారు అనుదినం ప్రజల కొరకు కష్టపడతారు. అలాంటి వారికి నెలవారి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఎందుకు వచ్చింది ముఖ్యమంత్రి గారు మీకు చేతులెత్తి మొక్కుతాను ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించండి అంటూ కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ 2019లో మీరు చేసిన మోసపూరితమైన వాగ్దానాలను నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మీకు ఏకపక్షంగా ఓట్లు వేసి అధికారంలోకి రావడానికి శక్తికి మించి వారు మీకోసం పనిచేశారు. అలాంటి వారిపై మీకు ఎందుకంత పగ, ద్వేషం, మీకోసం వారు ఓట్లువేసి గెలిపించినందుకు వారిపై కక్షసాధింపులకు పూనుకుంటారా, మీకు ధర్మమేనా? ప్రస్తుతం క్రిస్మస్ పండుగ, నూతన సంవత ్సరం సమీసు ్తన్న తరుణంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించకుంటే వారు పండుగలు ఎలా చేసుకుంటారు అని ప్రశ్నించారు. గత టిడిపి ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏనాడు జీతాలు అలస్యం చేసిన దాఖలాలు లేవు అన్నారు. కులమతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేశారు. క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు కానుకలు ఇవ్వడం, అలాగే ముస్లిం సోదరులకు రంజాన్‌తోఫా అందజేయడం జరిగిందన్నారు. మీ అనుభవరాహిత్యకారణంగా రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి దిగజార్చారు. వెంటనే ప్రభుత ్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో చిన్న వెంకటస్వామి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## శనగలబసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్13,ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయం సంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతి సౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వం స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండం లోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## బుక్కాపురంలోని పిఎంఏవై ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి-బిజెపి



**-విద్యుత్ సౌకర్యం,రోడ్లు వేయించాలి**

**వెల్దుర్తి,డిసెంబర్13,ప్రభాతవార్త :** మండలంలోని బుక్కాపురం గ్రామంలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరై నిర్మించుకున్న నిరుపేదల ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని బిజెపి మండల అధ్యక్షులు బోయిని కోటియాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మంగళవారం జిల్లాబిజెపి నాయకులతో కలిసి ఆ గ్రామానికి చేరుకొని నిర్మించుకున్న ఇళ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కాలనీలో నిర్మించుకున్న ఇళ్లకు విద్యుత్ సౌకర్యంతో పాటు రోడ్డు నిర్మించాలన్నారు.నిర్మించుకున్న ఇళ్లకు సైతం ఇప్పటివరకు బిల్లులు మంజూరైనను లబ్దిదారులకు వారి ఖాతాల్లో వేయకపోవడం ఏమిటో అధికారులకే తెలియాలన్నారు.జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మద్దిలేట యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్షావలి, బిజెవైఎం నాగేశ్వర రావు, లలితాబాయి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందాలన్నదే సి.యం.ఆశయం

**వెలుగోడు,డిసెంబర్ 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందాలన్నదే సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఇంత వరకు సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధిపొందింది వివరిస్తు ఇంకా రెండేళ్ళలో వచ్చే వాటిని వివరించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కారించాలని సంభంధిత అధికారులను ఆదేశించారు. మాధవరం గ్రామంలో బాల అంకన్న అనే వ్యక్తికి యాక్సిడెంట్ కావడంతో ఎమ్మెల్యే రూ.20 వేలు మరియు మేలు సువర్ణకు రూ.3500 అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బ్రహహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనువాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సాయంత్రం మండల పరిధిలోని తిమ్మనపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.పి.పి.లాలం రమేష్, వైకాపా మండల అధ్యక్షులు అంబాల



ప్రభాకర్‌రెడ్డి, తిరుపంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ఖాదర్‌వలి,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలపై ప్రభుత్వం గజిట్ 3234 విడుదల

**-ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**నంద్యాల విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలో గత కొన్నిరోజులుగా ఊరిస్తున్న ఉపాధ్యాయుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు పచ్చజెండా ఊపి మంగళవారం రాష్ట్ర గజిట్‌లో 3234 నంబరుపై ఉత్తర్వులు విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ విడుదల చేశారు. ఈమేరకు జనవరి 12వ తేది నాటికి ఈ బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని అదేశించారు. సంబంధిత ఎంఇఓలు, డిఇఓలు, ఆర్జేడిలు బదిలీలపై ఎలాంటి నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించకుండా పాయింట్ల వారిగా వ్యవహరించాలని సూచించారు. ఉపాధ్యాయులు పనిచేసే 16శాతం హెచ్‌ఆర్ 1వ క్యాటగిరికి 1 పాయింటు, 12శాతం హెచ్‌ఆర్ఎ పొందే వారు 2 క్యాటగిరికి 2 పాయింట్లు, 10శాతం హెచ్‌ఆర్ఎ పొందేవారు, 3వ క్యాటగిరికి 3 పాయింట్లు, 10శాతం హెచ్‌ఆర్ఎ పొందేవారు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలో పనిచేసే ఉపాధ్యాయులు, ఆర్అండ్‌బి వారు ఇచ్చే సర్టిఫికెట్ వారికి ఈ నిబంధన నాల్గవ క్యాటగిరికి 5 పాయింట్లు వర్తించేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయులు, తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించకూడదని తెలిపారు. కమిటీ నిర్ణయం మేరకు ఉపాధ్యాయ బదిలీలు నిర్వహిస్తారు. ఈబదిలీలన్ని వెబ్‌కౌన్సింగ్ ద్వారానే నిర్వహిస్తారు. అన్‌లైన్‌లో 14 నుంచి 17వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని 18 నుంచి 19 వరకు దరఖాస్తుల వెరిఫికేషన్ ఉంటుందని 20 నుంచి 22వ తేది వరకు ప్రొవిజనల్ సీనియార్టీతో పాయింట్లు కేటాయిస్తారన్నారు. ఈనెల 23, 24 తేదిల్లో దానికి సంబంధించిన అభ్యంతరాలు ఏమైనా ఉంటే దరఖాస్తుచేసుకోవాలన్నారు. 26వ తేదిన ఫైనల్ సీనియార్టీ లిస్టు పాయింట్లతో కూడినది వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉంచుతారు. ఈనెల 27 నుంచి 2023 జనవరి 1వ తేది వరకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, వెబ్



అప్షన్‌నమోదుచేసు కోవాలి. జనవరి 2 నుంచి 10వ తేది వరకు వారియొక్క బదిలీల అలాట్‌మెంట్ స్థలాల లిస్టు అయా ఉపాధ్యాయులకు పంపబడు తుంది. ఏమైనా ఇందులో టెక్నికల్ అభ్యంతరాలు ఉంటే నమోదుచేసుకోవాలి. 12వ తేదిన చివరి ట్రాన్స్‌ఫర్ అర్డర్స్ అన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని అయా పాఠశాలల్లో విధుల్లో చేరాలని ఉత్తర్వులు జారీచేశారు. ఇందుకుసంబంధించి ఎంఇఓలు, డిప్యూటి డిఇఓలు, డిఇఓలు, ఆర్జేడిలు బాధ్యతలు వహించాలని అదేశాల్లో పేర్కొన్నారు.

## టిడిపి, వైసీపి నుండి 150 మంది యువకులు బిజేపిలో చేరిక



**ఎమ్మిగనూరు.డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

బిజేపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలే ప్రజలు బిజేపి పార్టీలోకి చేరుతున్నారని రాష్ట్రంలో బిజేపి పార్టీ పథకాలను మార్చి వాటికి వారి పేర్లను పెట్టుకుట్టున్నారని ఎమ్మిగనూరు బిజేపి ఇంచార్జి కెఆర్ మురహరి రెడ్డి అన్నారు. ఈసందర్బంగా మంగళవారం స్థానిక బిజేపి పార్టీ కార్యలయం నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ స్థాయి నుండి దాదాపు ఎమ్మిగనూరు పట్టణం, వివిధ గ్రామాల నుండి 1500మంది వరకు యువకులు పార్టీలోకి చేరారు.యువకులను ఉదేశించి మురహారి రెడ్డి మాట్లాడుతూ రెండుపార్టీలు ఎవరికివారు గెలిచినా వారు నియోజకవర్గని అభివృద్ధి చేసిది ఎమిలేదని అందువల్ల బిజేపి పార్టీలోకి వస్తున్నారని కేంద్రంములో బిజేపి అధికారం ఉన్నందు వల్ల దేశంలో ఎంతో మంది సుఖశాతులతో ఉన్నారని రాబోయే రోజులల్లో బిజేపి పార్టీ అంఖడ మోజార్టితో ఎమ్మిగనూరులో జెండా ఎగరవేసి రాష్ట్రంలో అధికారనీ చేతపడుతామన్నారు. ముఖ్యంగా పట్టణంలో యూజీడి వల్ల ఎంతో మంది ఇబ్బందులకు గురువుతున్న అధికార పార్టీ నాయకులుకు నిమ్మకునీరుతేనట్లు ఉన్నారని అధికారం ఉన్న వారు ఇలానే నిర్లక్ష్యం చేస్తే ప్రతిపక్షంలో ఉన్న వారు కూడా అధికారం ఉన్న వారు కూడా నత్తనడకన పనులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. పార్టిలో చేరిన యువకులకు పార్టి సిద్దతాలు తెలిపి వారికి కండువాలను మురహరి రెడ్డి చేతుల మీదుగా వేసి వారికి త్వరలో బిజేపిపార్టి అధికారంలోకి వస్తుందని కావునా పార్టీలో చేరిన కార్యకర్తలు పార్టీ కోసం నిరతరం సైనికులా పనిచేయాలని వారికి కేంద్రము నుండి మంచి భవిష్యత్ ఉంటుదని వారికి తెలిపారు, ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బిఎల్ నారయణ, మండల అధ్యక్షలు కేశవ స్వామి, వెంకటేష్, గోనెగండ్ల నాయకులు సుధనాయుడు, రామాంజి, ఆఫ్రిది, అయ్యప్పరెడ్డి, లోకేష్, ఖాసీం, బండ రవి, విజయ్ మోహన్, రమేష్, దస్తగిరి, శ్రీ పాద, కాళిదాసు, భిమేష్, మహబూబ్ తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్ల పంపిణీ



**పత్తికొండ,డిసెంబర్13,ప్రభాతవార్త:** పత్తికొండ ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సావిత్రిదేవి అంగన్‌వాడీ ఆయాలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు.అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు,బాలింతలకు,చిన్నపిల్లలకు టీకాలు వేయించి వారికి అందుబాటులో ఉండి మెడికల్ కిట్లను అందజేయాలని ఆమె సూచించారు.ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మెడికల్ కిట్లు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు.అనారోగ్యాలతో బాధపడే మహిళలు,బాలింతలు,చిన్నారులకు ఫస్ట్ ఎయిడ్ చేసి అందజేయాలన్నారు.ఈ మెడికల్ కిట్లు అంగన్‌వాడీ కేంద్రాలలో లేకపోతే వారి ఇంటి వద్ద పెట్టుకుంటే అంగన్‌వాడీ ఆయాల పై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌభాగ్య,అంగన్‌వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటనష్టపరిహారం చెల్లించాలి

**-రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి**

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 13, ప్రభాతవార్తః** మాంధూస్ తుఫాన్‌తో గత ఆరురోజులుగా కురిసిన వర్షాలకు రైతులు భారీ ఎత్తున నష్టపోయారని వారికి ఎకరాకు లక్షరూపాయలు చెల్లించాలని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉకొట్టు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది, మిరప, పత్తి, వరి, జొన్న పంటలు వర్షానికి 20 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని ఉద్యానవన పంటలు, కూరగాయాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దాదాపు కోట్ల రూపాయల పంట నష్టం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఎసి రూంలకే పరిమితం కాకుండా నీటిలో మునిగిపోయిన వ్యవసాయ క్షేత్రాలను పంటపొలాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులక ఆర్థికంగా తక్షణ సహాయంగా రూ.20 వేలు అందించి అదుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్13,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం,గందోధకం,పుష్పోదకం,శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## సుబ్రహ్మణ్య స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్13,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గోన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని ,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

**గడివేముల, డిశంబర్13, ప్రభాతవార్త ;** మండలస్థాయిలో గ్రామాభివృద్ధి ప్రణాళిక 2023-24 వరకు మంగళవారంనాడు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు వారివారి శాఖల గురించి క్లుప్తంగా తెలిపారు. అలాగే జీపీడీపీ 2023-24 సంవత్సరంలో చేపట్టే అంశాలపై చర్చించారు. గ్రామ పంచాయతీలో జీపీడీపీ పై శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, ఎంఈఓ శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి, ఏపీఓ, వ్యవసాయ అధికారి, పశువైద్యాధికారి, ఎంపీపీ నాగమద్దమ్మ, అన్ని గ్రామాల సర్పంచులు, జెడ్పీటీసీ సభ్యులు, ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ హుసేన్‌ఆషా, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించేందుకే యంత్రాంగం మీ వద్దకు

**నందికొట్కూరు,డిసెంబర్ 13,ప్రభాతవార్త:** మీ సమస్యలు పరిష్కారించేందుకే ప్రభుత్వ యంత్రాంగం మీ వద్దకు వచ్చిందని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం 11వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా ఆయనకు స్తానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుబ్బరావుపేట, విద్యానగర్ కాలనీవాసులు డ్రైనేజీలు, సి.సి.రోడ్లు కావాలని తెలుపగా ఎమ్మెల్యే స్పంధిస్తు సంభంధిత అధికారులను ప్రణాళిక తయారు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం 27వ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు ఆయన కొంతసేపు ఉపాధ్యాయునిగా వ్యవహారించి ప్రశ్నలు వేశారు. వారి సమాధానానికి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌షుకూరు, సింగిల్ విండో ఛైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, దేశెట్టి సుమలత, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, డి.ఇ. నాయబ్‌రసూల్, ఎ.ఇ.భానుప్రతాప్,వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, జాన్, విక్టర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కలుగోట్ల వాసులపై ఎస్సీఎస్టీ కేసు నమోదు

**వెల్దుర్తి, డిసెంబర్13,ప్రభాతవార్త :** మండలంలోని కలుగోట్ల గ్రామంలో ఈనెల7న గ్రామానికి చెందిన దళితుడు మద్దిలేటిపై అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు,బిసిలకు చెందిన నలుగురు కట్టెలతో దాడి చేసిన విషయం తెలిసిందే.దాడితో పాటు కులంపేరుతో దూషించినట్లు బాధితుడు వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఈనెల12న ఫిర్యాదు చేశారు.అతని ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన నలుగురిపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేసుకొని పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## గుడ్ల నాణ్యతను పరిశీలించిన ఎంపిడిఓ

**నంద్యాల విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్తః** జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశాల మేరకు అధికారులు మండలంలోని ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌ను పాఠశాలలను తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నంద్యాల ఎంపిడి భాస్కర్ మండలంలో చాపిరేవుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. నాశిరకం గుడ్లతో విద్యార్థులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో కలెక్టరు ఇచ్చిన అదేశాల మేరకు ఈ అకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. గుడ్లను తూకం వేశామని నీటిలో కూడ వేసి నాణ్యతను పరిశీలించామని తెలిపారు. భోజనాన్ని రుచిచూశారు. వంట ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా పౌష్టికాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని వంటగది ప్రాంగణం పరిశుభ్రవ వాతావరణంలో ఉండాలని వంటచేసే సిబ్బంది తలకు మాస్క్ ధరించాలని అదేశించారు. అధికారులు అకస్మికతనిఖీకి వచ్చినప్పుడు నిబందనలు పాటించనిచో కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## నాడు-నేడు పనులపై పర్యవేక్షణ తప్పనిసరి-ఎంఇఓ ఇందిర

**-వెల్దుర్తిలోని ఉర్దుపాఠశాల,కెజిబివి పాఠశాలల ఆకస్మిక తనిఖీలు..**



**వెల్దుర్తి, డిసెంబర్13,ప్రభాతవార్త :** పాఠశాలల్లో జరిగే నాడు-నేడు పనులపై పర్యవేక్షణ తప్పనిసరి అని ఎంఇఓ ఇందిర కెజిబివి ఎస్ఓ షాకీరాబేగంకు సూచించారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని కెజిబివి,ఉర్దు ఎంపిపిఎస్ పాఠశాలలను ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.రికార్డులు పరిశీలించారు.విద్యార్థులతో ఎంఇఓ మాట్లాడుతూ మౌలికవసతులపై ఆరా తీశారు.మధ్యాహ్నభోజనాన్ని రుచి చూశారు.తప్పనిసరిగా కొత్తమెనూ పాటించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న సమయంలో తరగతి గదిలో కూర్చొని ఆమె విన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## రాయలసీమకు రాజకీయ పార్టీలు బాసటగా నిలవాలి

**-ఏడారి కాకుండా కలిసికట్టుగా పోరాడుదాం**

**నంద్యాల విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014లో పొందుపరిచిన విషయం రాజకీయ పార్టీలకు స్పష్టంగా తెలుసని రాయలసీమ హక్కుల కోసం ఈప్రాంతాన్ని ఏడారి కాకుండా కాపాడుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. విభజన చట్టంలో రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చడానికి తాగునీరు, బీడువారిన పంటపొలాల దప్పిక తీర్చడానికి సాగునీటి అవసరాలు తీర్చడానికి చెప్పారని వాటిని అమలుచేయడంలో రాజకీయ పార్టీలు తమకు సంబంధం లేనట్లు మౌనంగా నిమ్మకు నీరెత్తినట్లు వుండడం రాయలసీమ వాసులను దహించి వేస్తుందన్నారు. విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటిని నాగార్జునసాగర్‌కు ఏడాపేడా తరలిస్తు కనీస నీటిమట్టం 854 అడుగులు ఉంచడం, దానిపై క్యారీఓవర్ 60 టిఎంసిల నీటిని ఉంచడం రాయలసీమ హక్కు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలక పక్షం రాజకీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి పోలవరం, అమరావతి కంటే ప్రాధాన్యతగా రాయలసీమ, సాగు,తాగునీటి అంశాలను లేవనెత్తి పోరాటాలకు సిద్దం అవుతామని రాయలసీమ వాసులు గళం విప్పుతున్నారు. ప్రజాప్రతినిధులు రాయలసీమలోని తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టుల ద్వారా రాయలసీమ దాహార్తిని తీర్చాలని, ఆలగనూరు రిజర్వాయర్‌ను వెంటనే పూర్తిచేయాలని వారుకోరారు. కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సమితి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రం నిర్వహించిన టీడీపీ నాయకులు

**బనగానపల్లెరూరల్,డిసెంబర్13,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రాళ్లకొత్తూరు,తమ్మడపల్లె గ్రామాలలో మంగళవారం ఆయా గ్రామాల టీడీపీ నాయకులు ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికి తిరుగుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కరపత్రాలను ఇస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించి వారి సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించారు.అదే విధంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజల పన్నుల రూపంలో భారం మోపుతూ నిత్యవసర వస్తువుల ధరలు,విద్యుత్ చార్జీలు,ఆర్టీసీ చార్జీలను పెంచిందని వారు అన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు.మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న,యువతకు ఉద్యోగావకాశాలు రావాలన్నా,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా,నిత్యవసర వస్తువుల ధరలు,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు అందుబాటులో ఉండాలన్న అదిఒక్క చంద్రబాబు నాయుడికే సాధ్యమని వారన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంగిటి రామయ్య యాదవ్,శ్రీరామ్, సురేష్,నారాయణ,ఈశ్వర్,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**మహానంది, డిసెంబరు 13, ప్రభాతవార్తః** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో మంగళవారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక సమీక్ష సమావేశం అధికారులతో, ప్రజాప్రతినిధులతో నిర్వహించారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శివనాగజ్యోతి, తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేత

**మహానంది, డిసెంబరు 13, ప్రభాతవార్తః** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలల గత రెండురోజులుగా జరుగుతున్న సైన్స్‌ఫేర్‌లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసైన్స్‌ఫేర్‌లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ఎంఇఓ రామసుబ్బయ్య ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలస్థాయిలో ఐదు నమూనాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభకనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయిలో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నీలం వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వైకెపి కార్యాలయంలో జాబ్‌మేళా

**-79 మంది రిజిష్టర్ చేసుకోగా 30 మంది ఎంపిక**

**వెల్దుర్తి,డిసెంబర్13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో మంగళవారం వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ఉద్యోగమేళా నిర్వహించారు.జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,సీడాప్-డిఆర్‌డిఏ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారుల ఆధ్వర్యంలో 20 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతి,యువకులకై ప్రముఖ కంపెనీలైన స్పెన్సర్,సిస్ సెక్యూరిటీస్‌లలో ఉద్యోగాలకై ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని యువతి,యువకులు దాదాపు 79 మంది రిజిష్టర్ చేసుకోగా స్పెన్సర్‌కు 20 మంది ఎంపిక కాగా,10మంది సెక్యూరిటీ గార్డులకు ఎంపికయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి సోమశివారెడ్డి,జెడిఎం కిరణ్‌కుమార్,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బాలక్రిష్ణ,వైకెపి ఏపిఎం చంద్రశేఖర్,వైకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి పై శిక్షణ తరగతులు



**బేతంచెర్ల, డిసెంబర్13, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరిగేందుకు ప్రభుత్వం నిర్ధారించిన 9 సీన్స్‌ల పై మంగళవారం స్థానిక ఎంపిడివో,వెలుగు కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,సచివాలయాల సిబ్బందికి శిక్షణ తరగతులను ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,ఎంపిడివో వెంగన్న,ఏపీఎం లింగమయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రాధాన్యత కలిగిన అంశాలను ఎంచుకుని గ్రామ సభలు నిర్వహించుకోవాలని సూచించారు.9సీన్స్‌లో ఏదైనా మూడు అంశాలను ఎంపిక చేసుకుని సంబంధిత శాఖ అధికారులతో ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.వాటి అంచనా వ్యయాన్ని నివేదిక రూపంలో ఎంపిడివో కార్యాలయంలో సమర్పించాలని శిక్షణ తరగతుల్లో సూచించారు.అన్ని రకాల అభివృద్ధి జరిగేందుకు ప్రణాళికలు దోహదపడేలా ఉండాలని అధికారులు సూచించారు.ఈ శిక్షణ తరగతులు బుధవారం కూడా జరగనున్నట్లు అధికారులు తెలిపారు.ఆయా కార్యక్రమాలలో ఎంఈవో సోమ శేఖర్,పది మంది సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,గ్రామ సచివాలయాల సిబ్బంది, వెలుగు సిబ్బంది,పంచాయతీరాజ్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**- విద్యార్థుల మేధోశక్తిని పెంచడానికే సైన్స్ ఎగ్జిబిషన్‌లు**



**గడివేముల, డిశంబర్13, ప్రభాతవార్త ;** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి సైన్ స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారంతో ముగిసింది. ఎంఈఓ రామకృష్ణుడు హాజరై వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సైన్ స్ ఫెయిర్ ఎగ్జిబిట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైన్ స్ ఫెయిర్‌లో ఎగ్జిబిట్‌లను పరిశీలించి వాటిలో కొంతమందిని జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేశారు. జిల్లాస్థాయికి ఎంపికైన వారిలో ఏపీ మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ గని, గడివేముల జెడ్పీహెచ్‌ఎస్, కేబీజీవీ పాఠశాల, శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు చేసిన పలు ఎగ్జిబిట్‌లను జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంఈఓ ఎంపిక చేసినట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంచడానికి సైన్ స్ ఎగ్జిబిషన్‌లో దోహదపడతాయన్నారు. దేశం సైన్ స్ పరంగా అభివృద్ధి జరగాలని, అన్ని రంగాల్లో శాస్త్ర సాంకేతికతకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు బాగా కష్టపడి తమ కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన విషయంలో శ్రద్ధ చూపాలని, అన్ని సబ్జెక్టుల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విద్యుత్ పొదుపు వారోత్సవాలు

**కర్నూలు జిల్లా పరిషత్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** జాతీయ ఇంధన పొదుపు వారోత్స వాల్లో భాగంగా నేటి (14) నుంచి డిసెంబర్ 20వరకు జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పొదుపు వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్ కర్నూలు ఎస్‌ఈ. ఎం.ఉమాపతి తెలిపారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా



డిసెంబర్ 14 నుంచి 20 వరకు ఇంధన పొదుపు వారోత్స వాలునిర్వహిస్తారని, అందులో భాగంగా తాము కూడ నేటి నుంచి కరెంట్ ఆదా చేద్దాం.. భావితరాలకు భరోసా నిద్దాం అనే నినాదంతో పాఠశాలలు, పరిశ్రమలు, తదితర చోట్ల అవగాహన కార్యక్రమాలు, కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో వినియోగించే టివి,ఫ్రిజ్, కూలర్, రిమోట్, మిక్సీ, ఫ్యాన్ తదితర వాటిని ఎలా ఉపయోగిస్తే విద్యుత్‌ను ఆదా చేయవచ్చో వివరిస్తామన్నారు.అలాగే పరిశ్రమల్లో విద్యుత్‌ను పొదుపుపై అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా డివిజన్‌కు ఓ పాఠశాలలో విద్యార్థి దశనుంచి విద్యుత్ పొదుపుపై వ్యాసరచన, డ్రాయింగ్, తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కావున విద్యుత్‌నుపొదుపు చేసి భావితరాల వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన పిడి అమర్‌నాథ్‌రెడ్డి



**కోడుమూరు, డిసెంబర్ 13 (ప్రభాతవార్త) :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా డ్వామా పిడి అమర్‌నాథరెడ్డి తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా విదా ్యర్థులకు ప్రభుత్వం అందిస్తున్న గోరు ముద్ద కార్యక్రమంలో ఏ మాత్రం నాణ్యత లోపించరాదని ఆయా పాఠశాలలను తనిఖీ చేయడంలో భాగంగా మంగళవారం ఆయన కోడుమూరులో జరుగుతున్న గోరు ముద్ద కార్యక్రమాన్ని పరిశీలించి, ఇక్కడ నిర్వహాకులు అందిస్తున్న ఆహార విషయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయస్సు నుంచి విద్యార్థులకు పోష్టిక ఆహారం అందిస్తే వారిలో రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అందుకే ఈ విషయంపై నిర్వాహకులు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని పిడి అమర్‌నాథ్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్, కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథ్‌రెడ్డి,మండల విద్యాధికారి అనంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిపంటను రైతులు కాపాడుకోండి

**- సైంటిస్టులు, వ్యవసాయ అధికారులు పొలాల బాట**

**నంద్యాల విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మాంధూస్ తుఫాన్ వల్ల అధిక వర్షాలతో మండలంలో వరిపంట సాగుచేస్తున్న రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండడంతో వాటిని ఎలా సంరక్షించుకోవాలి. పంటల దిగుబడి ఎలా పెంచుకోవాలి అనే సూచనలతో జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్టు మరియు కో అర్డినేటర్ డా.ఏ రామకృష్ణారావు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను సైంటిస్టుతో పాటు ఎడిఎ రాజశేఖర్, ఎఓ స్వాప్నికలు పంట పొలాలను పరిశీలించారు. మండలంలోని కానాల, బిళ్లలాపురం, పాండురంగాపురం, చాపిరేవుల గ్రామాల్లోని వరిపంట పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచా ్చరు. వర్షాల వల్ల వాలిపోయిన కంకులను పైకి ఎత్తి కట్టలుగా కట్టి నిలబెట్టాలి.కోతకు వచ్చిన దశల్లో వర్షాల వల్ల గింజలు మొలకరాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోతకు ముందు వర్షాలు వస్తే వరి వెన్నులమీద 5శాతం ఉప్పునీరు కలిపి పిచికారి చేయాలి. ఎకరాకు 10 నుంచి 15 కిలోల ఉప్పు అవసరం ఇలా చేయడం పంటకు మంచింది.



వర్షానికి తడిసిన వరిపంటను పరిశీలిస్తున్న సైంటిస్టులు

నూర్చిన తరువాత వరిధాన్యం తడిస్తే క్వింటాలు వడ్లకు ఒకకిలో ఉప్పు, నాలుగు కిలోల ఊక లేదా ఎండుగడ్డి చిన్న చిన్న ముక్కలు చేసి కుప్పగా పోసి వారం రోజుల తరువాత ధాన్యాన్ని రక్షించుకోవాలని రైతులకు సూచించారు. వరిపంట కోత దశలో ఉన్నట్లు రైతులు వరిపంట కోతలు పూర్తిచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఆర్‌బికె కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల యాజమాన్యాల ఆర్థిక దోపిడిపై ఫిర్యాదు

**నంద్యాల విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలతో పాటు చుట్టుపక్కల వున్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని వీరికి రాయలసీమ యూనివర్శిటి అధికారుల సహాయ సహకారాలు అందిస్తు విద్యార్థులకు ఇబ్బంది కలుగచేస్తున్నారని బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ షెక్ రియాజ్, రాష్ట్ర నాయకులు దివాకర్‌లు పేర్కొన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయని విజయవాడ మంగళగిరిలో ఉన్న ఉన్నత విద్యాశాఖ మండలి సెక్రెటరీ వై నజీర్ అహమ్మద్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. డిగ్రీ కళాశాలలు ఆర్థికదోపిడికి తెరలేపి 2020-2021 డిగ్రీ విద్యార్థుల వద్ద 70 శాతం మాత్రమే ఫీజులు వసూలు చేయాలన్న ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికి విద్యార్థుల వద్ద నుంచి 100 శాతం ఫీజులు అక్రమంగా వసులు చేస్తున్నారని వందశాతం ఫీజులు కడితేనే మీకు సర్టిఫికెట్లు ఇస్తామని లేకపోతే ఇవ్వమని భయబ్రాంతులకు



ఉన్నత విద్యాశాఖ సెక్రెటరీకి ఫిర్యాదులు అందజేస్తున్న సంఘాలు

గురిచేస్తున్నారని ఫిరా ్యదు చేశారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఆర్థికదోపిడికి యూనివర్శిటి అధికారులు సహాయసహకారాలు అందిస్తు నీకోవాటా నాకోవాట అంటూ లెక్కలు చేసుకుంటున్నారని వారు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఉన్నత విద్యాశాఖ మండలి సెక్రెటరీ నజీర్ అహమ్మద్ డిగ్రీ విద్యార్థుల నుంచి 70శాతం ఫీజు మాత్రమే వసూలుచేయాలని ఏవరైనా విద్యార్థుల నుంచి వందశాతం ఫీజులు అక్రమంగా వసూలుచేస్తే కళాశాల గుర్తింపు రద్దుచేస్తామని హెచ్చరించినట్లు వారు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు నంద్యాల క్రీడాకారులు ఎంపిక

**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త:** నిరంతర సాధన ద్వారా క్రమశిక్షణతో కూడిన శిక్షణలో ఉన్నత విజయాలు సాధించవచ్చని నంద్యాల జిల్లా కరాటే సంఘం అధ్యక్షులు, ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.గుర్రాల రవికృష్ణ పేర్కొన్నారు. స్కూల్‌గేమ్స్ ఫెడంరేషన్ అధ్వర్యంలో 17 సంవత ్సరాలలోపు, 14 సంవత్సరాల లోపు జీత్ కునే డో కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో నంద్యాలకు చెందిన కరాటే క్రీడాకారులు 10 మంది ఎంపికయ్యారు. నంద్యాల కరాటే మాస్టర్ బాలకృష్ణ, నాగేంద్రలు ఇచ్చిన శిక్షణ వల్లే ఈ ఎంపిక సాధ్యమయిందన్నారు. కళారాధన నాటక కార్యదర్శి రంగస్థల, సీని, టివి నటులు ఎస్ఆర్ఎస్ ప్రసాద్, లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు తోట శ్రీనివాసులు పాల్గొన్నారు. 14 సంవత ్సరాల్లోపు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో టెక్కె పురపాలక పాఠశాల సఖీయా, శ్రీసంకల్ప స్కూల్‌కు చెందిన ఉశేన్‌బాష, నౌమాన్ స్కూల్‌కుచెందిన రాజు, స్వామి వివేకానంద స్కూల్‌కు చెందిన సునీల్‌కుమార్, తిమ్మాపురం మోడల్ స్కూల్‌కు చెందిన యశ్వంత్, సమ్మిత్ కుమార్‌లు ఎంపికయ్యారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు

17 సంవత ్సరాల విభాగంలో హాసిని, యశ్వశిని, సనా, శ్రీనివాసులు, ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు. క్రీడలు చిన్నతనం నుంచే అడడం వల్ల వారిలో నూతన ఉత్సా హంతో పాటు విద్యలో కూడ మంచి ఫలితాలు సాధించవచ్చని, క్రీడలను ప్రోత ్సహించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనా ్నరు.

## వాడివేడిగా సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధి

**సిబెళగల్, డిసెంబర్13, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సర్వసభ్య సమావేశంలో గత సర్వసభ్య సమావేశం నుండి ఈ సర్వసభ్య సమావేశం వరకు మండలంలోని మండల అధికారులు చేసిన అభివృద్ధి పనుల గురించి అన్ని శాఖల అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఎంపిపి బొంతల మునెప్ప మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను, అభివృద్ధి పనులు ప్రజలకు అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కొత్తకోట ఎంపిటిసి మణిమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నుండి మంత్రాలయం వెళ్లే రహదారి వెళ్లడానికి వీలులేని అధ్వాన్నంగా మారిపోయిందని మా మండలంలోని నదితీరాన ప్రాంతాల్లోని విద్యార్థిని,విద్యార్థులు చదువుకోవడానికి స్కూల్‌కు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఏఈ పై వారు చేస్తున్న పనుల పై మండలంలోని ఎంపిటిసిలు,సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్నూలు నుండి మంత్రాలయం వరకు ఆరు నెలలు అయిన బస్సు నడవకపోవడంతో ప్రజలు,ఆసుపత్రికి వెళ్లే రోగులు చాలా అవస్థలు పడుతున్నట్లు ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అదే విధంగా వైద్య సిబ్బంది పై యనగండ్ల ఎంపిటిసి తిమ్ములమ్మ వారు చేస్తున్నటువంటి విధి నిర్వహణలో సమయపాలన,ఔషధాల పంపిణీ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యలన్నింటి పై సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేసి విధి నిర్వహణలో సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించాలని,విద్యార్థులకు బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని ప్రజాప్రతినిధులను,అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండలస్థాయి అధికారులు,ఎంపిటిసిలు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం..

**- అభివృద్ధి ప్రణాళికలుపై శిక్షణా తరగతులు..**





**కోసిగి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు.. మంగళవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రభుత్వ గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు అధికారులకు ఏర్పాటుచేసిన ప్రణాళిక ప్రచారంలో భాగంగా జీపిడిపి 2023-24కు సంబందించి ప్రణాళిక తయారిపై శిక్షణా తరుగతుల కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు.. ఈ మేరకు ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ 29 అంశాలపై శిక్షనా అందించారు.. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రమ పంచాయతీ మండల పరిషత్‌లో ప్రతి ఏటా మంచి ప్రణాళికలు తయారు చేస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, నూతనంగా ప్రభుత్వం చేపట్టిన విలేజ్ సర్వేలో ప్రతి ఒక్కరు భాగస్వాములై అభివృద్ధికి నాంధి పలకాలని సూచించారు..ప్రజలను భాగస్వాములను చేస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకుని గ్రామ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలన్నారు..ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గురుశేఖరమ్మ, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, పాల్గొన్నారు..

## ఆరోగ్యకరమైన యువతతోనే దేశ భవిష్యత్



**కర్నూలు జిల్లా పరిషత్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఆరోగ్యకరమైన యువతే దేశ భవిష్యత్‌కు ఆధారమని జిల్లా అదనపువైద్య అధికారి డాక్టర్ భాస్కర్ తెలిపారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయంలోని ఫీమెల్ రీజినల్ ట్రైనింగ్ సెంటర్‌లో సాతి సంస్థ కర్నూలు వారుహెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ కౌమర దశ నుంచే యువతకు ఆహారపు అలవాట్లు, మంచి నడవడిక, హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఆర్‌కెఎస్‌కె జిల్లా కోఆర్డినేటర్ హేమలతమాట్లాడుతూ కౌమారదశ పిల్లల కోసం ఆర్‌కెఎస్‌కె చాలా కార్యక్రమాలు చేపడుతుందన్నారు.సుధారాణి, అజెయ్ మాట్లాడుతూ అడోలోసెంట్ ఎడ్యుకేషన్, హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై ప్రభావం,పరినామాలపై వివరించారు. స్టేట్ టెక్నికల్ స్పెషలిస్టు నాగమల్లేశ్వరి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థలతో కోఆర్డినేషన్ చేసుకుని 6 హైరిస్క్ మండలాలను సెలక్టు చేసుకునిపని చేస్తామని తెలిపారు. బడిబయట పిల్లలకు కూడా చెడు వ్యసనాలు, అంటువ్యాధులు, పోషకాహారంతదితర వాటిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిపిఎం హైదర్‌అలీ, స్టేట్ ఎంఅండ్ఇ క్రిష్ణజ, ఎహెచ్ఓ కె.జగదీశ్వరాచారి, పిడి సుధారాణి, పిఓలు దర్గయ్య, నేస్తం, రాజ్‌కుమార్, వెంకటేశ్వరమ్మ, విహెచ్‌ఎస్, ఐసిటిసి కౌన్సిలర్లు, విఎంఎం, ఎస్‌ఆర్‌ఈడి, టిఐ, ఎన్‌జిఓస్ పాల్గొన్నారు.

## శ్రీగిరిలో 24 దుఖాణాలకు నీరు,కరేంటు కట్



**శ్రీశైలంప్రాజేక్టు, డిసేంబర్13, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో ప్రదాన దుఖాణాలకు సంబందించి గతంలో డిప్పులో పాల్గొని లలితాంబిక వాణిజ్య సముదాయంలో 24 దుఖాణాలు దక్కించుకున్న వ్యాపారస్థులు పాత దుఖాణాలు ఖాళీ చేయకపోవడంతో మంగళవారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న ఆదేశాల మేరకు రెవిన్యూ అదికారులు నీటి వసతి,కరెంటు సౌకర్యంను నిలిపివేశారు. ఈప్రక్రియలో దేవస్థానం రెవిన్యూ విబాగం ఏఈఓ శ్రీనివాసరెడ్డి,పర్యవేక్షకులు అయ్యన్న,డిఈఈ నరసింహారెడ్డి, రెవిన్యూ ఇన్‌స్పేక్టర్ శ్రీనివాసులు,చీప్ సేక్యూర్యాటి అఫీసర్ నరసింహారెడ్డి,సిబ్బందితో కలసి దుఖాణాలను ఖాళీ చేయాలని తెలిపారు.డిప్పులో పాల్గొని దుఖాణాలు దకి ్కంచుకోని ఆరు నెలలు గడుస్తున్న ఖాళీ చేయకుండా ఉండడంతో అదికారులు నీటిని,కరెంటును నిలిపివేయడం జరిగింది.వీలైనంత త్వరగా దుఖాణాలు ఖాళీ చేసి తమకు కేటాయించిన దుఖాణాలకు వస్తువులను మార్పుచెసుకోవాల్సిందిగా దుఖాణాదారులను అదికారులు కోరారు.దుఖాణాల సామాన్లు తరలింపు ప్రక్రియలో ఏదైన సహకారం కావాలన్న దేవస్థానం తరుపున యజమానులకు సహయం చేయడం జరుగుతుందన్నారు.తరలింపులో దుఖాణా దారులందరు దేవస్థానంకు సహకరించాలని వారు కోరారు.

## జాతీయస్థాయి యూత్ వాలీబాల్ క్రీడలకు కేతూరి కవిత ఎంపిక



**నందికొట్కూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 16 నుండి 22 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పన్నా తులియన్ మైదానంలో జరిగే 25వ జాతీయ స్థాయి యూత్ వాలీబాల్ చాంపియన్‌షిప్పుకు కర్నూలు జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ టీముకు కేతూరు కవిత ఎంపిక అయినట్లుగా కర్నూలు జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి షేక్ షరీఫ్, సీనియర్ జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు యస్.కె.జాఫర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతమైన పగిద్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో జన్మించిన కవిత ప్రస్తుతం నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ బికాం రెండవ సంవత్సరం అభ్యసిస్తున్నది. కవిత గతంలో కూడా పాఠశాల క్రీడా సమాఖ్య క్రీడల్లోను,సి.ఎం.కప్ క్రీడలలో, రాష్ట్రస్థాయిలో జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. కవిత జాతీయస్థాయికి ఎంపిక కావడంతో బసిరెడ్డి డిగ్రీ కళాశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కరస్పాండెంట్ నాగసత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూదిరెడ్డి రమేష్‌రెడ్డి, జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ పెరుమాళ్ళ శ్రీనాథ్ హార్షం వ్యక్తం చేశారు.

## 13వ తేది వచ్చినా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వేయని ప్రభుత్వం

**- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - టీడీపీ నాయకులు**



**బేతంచెర్ల, డిసెంబర్13, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో నెల రోజులపాటు పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో 1వ తేదినే వేతనాలు వారి ఖాతాల్లో జమ అయ్యేవని కాని ప్రస్తుత ప్రభుత్వంలో 13వ తేది వచ్చినా వేతనాలు వేయలేదని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల్ల నాయుడులు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో ఎస్సీ సెల్ నాయకుడు రాముడు,వాసుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలన వేతనాలు వేయని పరిస్థితుల్లో ఉందని వారు అన్నారు.మరికొన్ని రోజులు ఉంటే పింఛన్లు,ఇతర సంక్షేమ పథకాలు కూడా అందచలేని పరిస్థితి దాపురిస్తుందని ఎల్ల వారు అన్నారు. ఇప్పటికే అనేక రకాల్లో పన్నులు వసూళ్లు చేస్తున్నారని వారు ఆరోపించారు. యువతకు ఉద్యోగ,ఉపాధి కరువైందని అన్నారు.సామాన్యుడు కొనలేక,తినలేక పోతున్నారని అన్నారు.వీటన్నింటిని గుర్తుంచుకొని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే టీడీపీకి ఓటు వేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం సుధాకర్,ఉన్నం చంద్రశేఖర్,తిరుమలేష్ చౌదరి,గూటం శివ,ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాయక్,డాక్టర్ మస్తాన్,బుగ్గానిపల్లె రమేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీ-20 అవగాహన సదస్సు




**ఆదోనిటౌన్, డిశంబర్13, ప్రభాతవార్త ;** అక్షయ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు నాగరాజు అధ్యఓతన పట్టణంలోని విశ్వనారాయణ జూనియర్ కళాశాలలో జీ-20 సదస్సుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషన్ స్పీకర్ జరంగ్‌విజయ్ వక్తగా పాల్గొని మాట్లాడుతూ అగ్రదేశాలు, పేద దేశాలు అని తేడా లేకుండా వసుదైక కుటుంబం అనేది భారతదేశ సిద్ధాంతం కాబట్టి, ప్రపంచంలో అన్ని దేశాల శాంతిని కోరుకునేది భారతదేశం ఒక్కటేనని చెప్పారు. జీ-20 సమావేశాలు భారతదేశంలో జరగడం దేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. అందులో భాగంగా దేశంలోని 56 నగరాల్లో పట్టణాల్లో వివిధ అంశాలకు సంబంధించి 200 సదస్సులను నిర్వహించబోతున్నారన్నారు. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న మేధావులంతా పాలు పంచుకుంటారన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన గ్రూపు జీ-20 గ్రూపు అని, ఇందులో గ్లోబల్ జీడీపీ, జనాభా, వాణిజ్యము, పరిశోధనల్లో ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థలన్నీ జీ-20లో భాగస్వాములుగా ఉంటారన్నారు. ఇందులో ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్‌లు, పన్ను విధానాలు, ఆర్థిక వనరులు, అవినీతిపై పోరాటాలు వంటి విషయాలపై చర్చిస్తారని, పర్యావరణ రక్షణ, ఆరోగ్యం, ఉగ్రవాదంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారన్నారు. 2023 సెప్టెంబర్‌లో జరిగే జీ-20 సదస్సులో మనదేశంలో ఉన్న ప్రధాన సమస్యలైన ఆర్థిక రంగం వ్యవసాయరంగం, పర్యావరణ రంగం, విద్య, వైద్యం తదితర అంశాలపై కీలకమైన మార్పు కోసం ఆలోచిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లికార్జున, వెంకటేష్‌బాబు, రఘు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు



**సిబెళగల్,డిసెంబర్13,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని కొత్తకోట,బ్రాహ్మణదొడ్డి,ఈర్లదిన్నె గ్రామాల్లోని సచివాలయాల ఉద్యోగులు మంగళవారం ఉదయం 10.50గంటలు అయినప్పటికి విధులకు హాజరుకాలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే ప్రజలు సచివాలయ ఉద్యోగుల కార్యాలయాలలో లేకపోవడంతో వెనుదిరిగిపోతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సచివాలయాల ఉద్యోగుల పై చర్యలు తీసుకుని వారు సమపాలన పాటించే విధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో చండీహోమం



దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో భవానీమాలాధారులు

**బేతంచెర్ల,డిసెంబర్13,ప్రభాతవార్త:** పట్టణం నుండి నంద్యాల వెళ్ల రహదారిలో కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో మార్గశిర మాసం మంగళవారాన్ని పురస్కరించుకుని భవానీ మాలాధారులు గురుస్వాములు ఒంగోలు సూరిబాబు,టైలర్ రాముడుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు.పట్టణంలోని భవానీ మాలాధారులు స్వామివారి ఆలయానికి చేరుకుని వేదపండితులు రమేష్ శర్మ,వినోద్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం,కుంకుమార్చన,మహా మంగళహారతి కార్యక్ర మాలను నిర్వహించారు.అనంతరం సామూహిక చండీహో మాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భవానీ మాలాధారులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్‌డిపిఐ దేశవ్యాప్త ఎన్నికల్లో పోటీచేస్తుంది



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** సోషల్ డెమోక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హఫీజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ జైపూర్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎస్‌డిపిఐ జాతీయ అధ్యక్షులు ఎంకె ఫైజి కొన్ని కీలక అంశాలపై కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఎస్‌డిపిఐ దేశవ్యాప్తంగా వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒంటరిగా లేదా ఇతర సెక్యులర్ పార్టీలతో పొత్తుపెట్టుకొని ఎన్నికల్లో పోటీచేస్తామని ప్రకటించింది. రెండు రోజుల జాతీయ కార్యవర్గ సమావేశం ముగింపు సందర్భంగా జైపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్‌డిపిఐ జాతీయ అధ్యక్షుడు ఎంకె ఫైజి ఈ విషయాన్ని ధృవీకరించారు. దేశానికి, రాజ్యాంగానికి ముప్పు పొంచి వుందని జాతీయ అస్తులను ఒకదాని తరువాత ఒకటి అమ్ముకుంటూ అధికార బిజెపిని ఎదుర్కోవడంలో రాజకీయ పార్టీలు అని పిలువబడేవి ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలమయ్యాయని ఎంకె ఫైజి అన్నారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత పోరాటాల్లో బిజీగా ఉందని ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చడానికి సమయం లేదని ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రిజా వ్‌న్‌ఖాన్ మండిపడ్డారు. జాతీయ ప్రధాన కార్యదర్శి యాస్మిన్ ఫరూఖీ మాట్లాడారు. మీడియా గెట్‌గెదర్‌లో జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ, బీఎం కాంబ్లే, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ తుంబే, అబ్దుల్ మజీద్ ఫైజీ, జాతీయ కార్యదరి ్శ ఫైసల్ ఇజ్జుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## "వ్యక్తి అదృశ్యం - కేసునమోదు"



**కొలిమిగుండ్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** మం డలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన దార్ల బలరాముడు అదృశ్యమై నట్లు భార్య దార్ల నాగలక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి మంగళవారం తెలిపారు. దార్ల బలరాముడు నవంబరు-19న జమ్మలమడుగు మండలం దొడియం గ్రామంలో పాఠశాలలో విధులు నిర్వహించడానికి వెళుతున్నాని చెప్పి వెళ్లాడని, అయితే అదే రోజు పాఠశాలలో సంకం చేసి వెళ్లి పోయినట్లు పాఠశాల నిర్వహకులు తెలిపారని భార్య నాగలక్ష్మీ తెలిపారు. చుట్టు పక్కల గ్రామాలు బంధువుల వద్ద ఎక్కడ వెతికినా కనిపంచలేదని తెలిపారు. దీంతో మంగళవారం కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 30 ప్యాకెట్ల రేషన్ బియ్యం పట్టివేత -9 మంది అరెస్టు, 3 ఆటోలు సీజ్

**నంద్యాల క్రైం, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం (30 పా ్యకెట్ల)ను నంద్యాల త్రీటౌన్ సిఐ నరసింహులు దాడి చేసి పట్టుకున్నారు. వీరి నుంచి 30 ప్యాకెట్ల రైస్, నలుగురు మహిళలు, ఒక పురుషున్ని, ముగ్గురు ఆటో డ్రైవర్లను అరెస్టుచేసినట్లు సిఐ తెలిపారు. పట్టణంలో ఇంటింటా తిరిగి పిడిఎస్ రైస్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసుకొని అధికంగా రైస్‌ను నిల్వవుంచి పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు అధిక రేట్లకు విక్రయించుకుంటున్నారని తెలిపారు.

## బుర్రారెడ్డిపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**దొర్నిపాడు,డిసెంబర్13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ గుండ్రాతి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మమేకమవుతూ జగనన్న పాలనలో అందించే సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరుతున్నాయా లేదా అని పేద,మధ్య తరగతి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా రాబోయే కాలంలో జగనన్న ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి పేద,మధ్య తరగతి ప్రజలకు వివరించారు.ఏదైనా సమస్యలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా తక్షణమే వచ్చి నన్ను కలువవచ్చునని ఒక వేళ నేను అందుబాటులో లేని పక్షంలో మండలంలోని అధికారులను వైఎస్సార్‌సీపీ నాయకులను సంప్రదించి సమస్యల పరిష్కరించే విధంగా మండలస్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు తోడ్పాటునందిస్తారని ఆయన తెలిపారు.అంతేకాకుండా 2024సంవత్సరం ఎన్నికల్లో జగనన్న ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీని ఆదరించి తిరిగి అధికారంలోకి రావడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి,ఎంపిడివో నాగఅనసూయ,జెడ్పీటీసీ శకుంతలమ్మ,రెవెన్యూ అధికారులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

# సైకో పాలన పోవాలంటే..సైకిల్ పరిపాలన రావాలి..!

### :- పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు

**పత్తికొండ,డిసెంబరు 13,ప్రభాతవార్త :** సైకో పాలన పోవాలంటే..సైకిల్ పరిపాలన రావాలని.. పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో సైకో పాలన కొనసాగుతుందని ఈ పాలన పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడచూసినా ఇసుక మాఫియా,మద్యం మాఫియా,భూకబ్జాలు,దాడులు,దౌర్జనాలు జరుగుతున్నాయని దీంతో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు కూడా అరకొరగా అందుతున్నాయన్నారు. పత్తికొండ పట్టణం చుట్టుపక్కలున్న భూములను వైసిపి నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులను భయాందోళనకు గురిచేసి భూకబ్జాలు చేస్తున్నా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. పత్తికొండలో మద్యం మాఫియా బైక్‌ల ద్వార రాత్రికి రాత్రే సప్లయ్ అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం యేరులై పారుతున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారన్నారు. ప్రతి గ్రామంలో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని వైసిపి కార్యకర్తలే బెల్టుషాపులను నడుపుతున్నారన్నారు. ఇలాంటి రాక్షసపాలన పోవాలంటే వైసిపికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిన వెంకట్రాముడు,సాంబ శివారెడ్డి,తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెఈ శ్యాంబాబు

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి:- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



విద్యార్థుల చదువుపై ఆరాతీస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

**ఆదోని రూరల్,డిసెంబరు 13,ప్రభాతవార్త :** ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధణాపురం,నాగనాథనహల్లి గ్రామాల్లో ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డు పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షణ పథకం ద్వారా రైతులందరికి భూహక్కు మరియు భూరక్షణ కల్పించాలనే లక్ష్యంగా ఈ పథకం చేపట్టిందన్నారు.ఎటువంటి తప్పులు జరుగకుండ ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లి సమన్వయంతో పనులు చేయాలన్నారు. పాఠశాల,సచివాలయం తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్ :- మండల పరిధిలోని ధణాపురం గ్రామంలో జగనన్న కాలనీలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని రుచిచూశారు. అనంతరం టీచర్లు చెబుతున్న చదువుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా పాఠాలు భోదించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకున్న భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. సచివాలయ అధికారులు సమయపాలనపాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గీతావాణి,తహశీల్దార్ వెంకటలక్ష్మి,ఎంఈఓ శివరాములు ,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ కౌసర్ భాను,మండల సర్వేయర్ రమణ పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభం

### -ఈనెల 11 నుంచి 22వ తేది వరకు సామాజిక తనిఖీ ప్రక్రియ కొనసాగింపు..

**వెల్దుర్తి,డిసెంబర్13,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో 2020-21, 2021-22 రెండు ఆర్థిక సంవత్సరాల్లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథం కింద చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో వెళ్లి తనిఖీ చేస్తున్నారని ఏపిఓ రాజునాయక్ అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో దాదాపు రూ.20 కోట్ల రుపాయలు ఉపాధి పనులకై ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్‌పి వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో డిఆర్‌పిలు,సిబ్బంది గ్రామాల్లో తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహిసా ్తరన్నారు.మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాక మండలస్థాయిలో అన్ని గ్రామాల్లోని సామాజిక తనిఖీ వివరాలు బహిరంగసభలో వివరిస్తారన్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామసభలు ఇలా ఉన్నాయన్నారు.ఈనెల ఈనెల 11 నుంచి 22వ తేది వరకు సామాజిక తనిఖీ ప్రక్రియ కొనసాగిస్తారన్నారు.ఈనెల 16 నుంచి 22వ తేదివరకు ఆయా గ్రామాల్లోని గ్రామసచివాలయాల్లో గ్రామసభలు నిర్వహిస్తారన్నారు.23న వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మండలస్థాయిలో సామాజిక తనిఖీ బహిరంగసభ ఉంటుందన్నారు.సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించు సమయంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,ఉపాధి సిబ్బంది సహకారం అందించాలన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన పెద్దహరివాణం గ్రామ యువకులు



**ఆదోని రూరల్,డిసెంబరు 13,ప్రభాతవార్త :** చేతికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిన మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామ యువకులు పరామర్శించారు. హైదరాబాద్‌లో నివాసముంటున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని మంగళవారం గ్రామ యువకులు కుప్పలదొడ్డి బసవరాజ్, వాటర్‌షెడ్ కార్యదర్శి భారికి రాజా,గ్రామ యువకులు నారాయణ,ఎరుకుల మారేష్,బండి తిమ్మప్ప,డ్రైవర్ గనిసాబ్ తదితరులు కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే ఆరాతీశారు. గ్రామాభివృద్ధికై,ప్రత్యేక నిధులపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలుస్తున్నట్లు ఎమ్మెల్యే సాయి తెలిపారు.

## ముసురేసింది..

**కోసిగి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగానే ఉంది. దీంతో జిల్లా వ్యాప్తంగా మబ్బులు పట్టి ముసురేసింది.. దీంతో వంతుల వారీగా మోస్తరు జల్లులు కురుస్తున్నాయి.. దీనికి తోడు వీస్తున్న ఈదుర గాలులతో వాతావరణం మరింత చల్లగా మారింది.. ఇప్పటికే పలు చోట్ల వర్షాలు పడుతుండడంతో పాటు మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సమాచారం.. ఈ వ్యత్యాస వాతావరణాన్ని తట్టుకోలేక చాలా మంది అనారోగ్యంగా బాధ పడుతున్నారు.. చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.. ముఖ్యంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని బయటకు వస్తున్నారు.. తప్పనిసరి పరిస్థితుల్లో తప్పా బయటకు రావడం లేదు.. చిన్నపిల్లలు, వృద్దుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లా అంతటా ముసురు కురిసింది..అన్ని చోట్ల జల్లులు పడుతూనే ఉన్నాయి.. ఈ జల్లులు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.. చాలా ప్రాంతాల్లో వరి కోతలు జోరుగా కొనసాగుతున్నాయి.. చినుకులు పడటంతో ధాన్యం తడిసిపోసి తీవ్రంగా నష్టం వాటిల్లుతోంది.. కొందరు రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెడుతున్నారు.. ముసురేస్తుండడంత ధాన్యం తడిసిపోతోంది.. మరో రెండు రోజుల పాటు రైతులకు ఇబ్బందులు తప్పేటట్లు లేవు..ఏదీ ఏమైనా అతివృష్టితో రైతాంగం అతాలాకుతలం అవుతోంది.

## మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**హొళగుంద,డిసెంబరు 13,ప్రభాతవార్త :** మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు మల్లికార్జున,లోకయ్య,వీరేష్‌లు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ మిరప,పత్తి,వరి పంటలు మాండూస్ తుఫాన్‌కు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అరకొరగా వచ్చిన పంటలు కూడా తుఫాన్ కారణంగా కుళ్లిపోయి పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఆరుకాలం కష్టపడి రూ.లక్షలు ఖర్చు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే తుఫాన్ కారణంగా పంటలు నేలమట్టమయ్యాయని రైతన్నలు వాపోయారు. మాండూస్ తుఫాన్ వల్ల వరి ధాన్యం రంగుమారిందన్నారు. బంగాళఖాతంలో అల్పపీడనంతో గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి,మిరప,పత్తి తదితర పంటలపై చాలా ప్రభావం చూపించిందని దీంతో రైతులు చాలా నష్టపోయారన్నారు. కావున ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి,వైసిపి నాయకులు కుమారస్వామి,వార్డుమెంబర్ శంకరి,రైతులు పాల్గొన్నారు.

## యాంటి ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు




సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్పీ కృష్ణకాంత్ పాటిల్

**కర్నూలు విద్య, డిసెంబరు 13, ప్రభాతవార్త:** నగరంలోని మధర్‌థెరిస్సా ఫార్మసి కళాశాల యందు మైపర్‌లీస్ అధ్వర్యంలో యాంటి ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ కృష్ణకాంత్ పాటిల్ ఐపిఎస్ హాజరయ్యారు. ఈసందర ్భంగా ఆయన చెబుతూ ర్యాగింగ్ చేయడం వలన కలిగే నష్టాలను, చట్టపరమైన చర్యల గురించి వివరించడం జరిగింది. ప్రతిసీనియర్, జూనియర్స్‌ను సోదర సోదరి భావంతో చూడాలని తెలియజేశారు. ర్యాగింగ్ దాని వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థులు తెలియకుండానే దాని వల్ల చాల ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వసు ్తందని ర్యాగింగ్ అంటే ఏమిటి? ర్యాగింగ్‌చేయడం, ర్యాగింగ్ ప్రోత్సహించడం, లేదా ర్యాగింగ్ ఘటనలో పాలుపంచుకోవడం లాంటి వాటిలో ఎటువంటి శిక్షలు ఉంటాయి అనే వాటిపై విపులంగా వివరించారు. ర్యాగింగ్ చట్టంలోని శిక్షలు కనీసం ఆరు నెలల నుండి 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టరు డా.అదిమూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టరు డా.స్టిల్లా సతీష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా.కె సురేష్, అకాడమిక్ ఢీన్ ఎం రాజ్‌కుమార్, కళాశాల అధ్యాపక సిబ ్బంది, అధ్యాపకేతర సిబ ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాలవర్షాలకు 10,778 హెక్టార్లలో పంట దెబ్బ

### -తక్షణ సహాయంగా ఎకరాకు రూ.40 వేలు ఇవ్వాలి -బిజెపి



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీవర్షాలకు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో చేతికి వచి ్చన పంట పూర్తిగా దెబ్బతిందని నష్టపరిహారం ఎకరాకు రూ.40 వేల చొపు ్పన చెల్లించాలని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జీ డా.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు వడ్డె మహారాజ్‌లు పేర్కొన్నారు. జిల్లాలో మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు 10,778 హెక్టార్ల చేతికి వచ్చిన పంట దెబ్బతిందన్నారు. అరుగాలం కష్టపడి రేయిఅనక, పగలనక చెమటోర్చి పండించిన పంట నాశనం అవడంతో రైతు కుదేలు అవుతునా ్నరన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పండించిన పంటను సమయానికి కొనుగోలు చేయక రైతును ఇబ ్బంది పెడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వరి, కంది,మొక్కజొన్న, శెనగ, పత్తి, అరటి వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కొన్ని పంటలు పొలంలోనే మొలకలెత్తాయని వాటిని ఎలా అమ్ముకోవాలో రైతులకు అర్థం కావడంలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను అదుకోవాలని లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని పేర్కొన్నారు. ఈసందర ్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జేసి నిశాంతికి అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్‌చార్జీ శ్రీనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దేశాయ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ లారీ ట్యాంకు మూత రిపేరిలో ప్రమాదం - మెకానిక్ మృతి

**నంద్యాల, డిసెంబరు 13, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని శిరివెళ్ల మండల పరిధిలోని



యర్రగుంట్ల పెట్రోల్ బంకులో ప్రమాదం సంభవించి ఒకవ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ శరత్‌కుమార్ తెలిపారు. వివరాల మేరకు యర్రగుంట్ల పెట్రోల్ బంకుకు సంబంధించి నిండు ట్యాంకు పెట్రోల్ పంపుదగ్గకు చేరుకున్నది పెట్రోల్ లారీ ట్యాంకుపై మూత రిపేరి చేస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్దం హైర్ ఓపెన్ కావడం జరిగింది. ఈహైర్ శబ్దంలో మెకానిక్ నాగరాజు 35 అడుగుల పైకి గాలిలో ఎగిరి పడిపోయాడు.చివరకు 40 అడుగుల దూరంలోని చర్చి అవరణలో పడి అక్కడికక్కడే తుదిశ్వాస వదిలాడు. భారీపేలుడు శబ్దం సంభవించడంతో జనం ఉలికిపాటుకు గురయ్యారు. వందలాది మంది సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదం గురించి చర్చించుకున్నారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

**ప్యాపిలి డిసెంబరు13(ప్రభాతవార్త):** గ్రామాలలో ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ పరిష్కరిస్తామని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని మూడవ సచివాలయం పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని స్పష ంచేశారు. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో స్వపరిపాలనలో భాగంగా ప్రతి పంచాయితీ పరిధిలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిట ప్రభుత్వ సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తామన్నారు. ఇంటింటికి వెళ్ళి అర్హత కలిగిన వారందరిని గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించే బాధ్యతలను అధికారులు తీసుకోవాలని కోరారు. ప్రజల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్‌రెడ్డి, డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, బోరా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి క్రిష్ణారెడ్డి , జింకల అంజి, సోమశేఖర్, ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు

## రెండు బస్సులు సీజ్ చేసిన అధికారులు




బస్సులను సీజ్ చేసిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్

**ఆదోనిటౌన్, డిశంబర్13, ప్రభాతవార్త ;** పట్టణంలోని రవాణాశాఖ అధికారులు వాహనాల తనిఖీలో భాగంగా మంగళవారం తెలంగాణ బస్సులను సీజ్ చేసి రూ.2,67,500 జరిమానా విధించి, సీజ్ చేసినట్లు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు. సిబ్బందితో పాటు ఆయన ఆలూరు-ఆదోని రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు తెలంగాణ బస్సులు పన్ను, పర్మిట్ కట్టుకోకుండా ఉన్న బస్సులను ఆపి తనిఖీ చేశారు. ఈ పన్ను, పర్మిట్‌లు తనిఖీ చేయగా వారు కట్టకపోవడంతో రెండు బస్సుల ద్వారా కాంపౌండింగ్ ఫీజు రూ.25 వేలు, పన్ను ఫెనాల్టీ రూపంలో రూ.2,42,500, మొత్తం కలిపి రూ.2,67,500 వసూలు చేశారు. అలాగే పది వాహనాలపై వీసీఆర్ రాశారు. ఈయనతో పాటు కానిస్టేబుల్ ఆజామ్, సిబ్బంది పాల్గొన్నారు.